
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం 31 మార్చి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# పునరాలోచనలో విజయసాయి రెడ్డి...?

**- క్షేత్ర స్థాయిలో అవమానాలు - పారిపోతున్న జనం - ఫలించని సంక్షేమ మంత్రం**



**నెల్లూరు, ప్రతినిధి,మూరం రెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్) :** నెల్లూరు పార్లమెంట్ వైస్సార్సీపీ అభ్యర్థి వేణుంభాక విజయసాయి రెడ్డి పోటీ పై పునరాలోచన లో పడ్డట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అప్పటి వైస్సార్సీపీ పార్టీ నేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ మారి తెలుగుదేశం పార్టీ లో చేరి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా బరిలో దిగడం తో పాటు తన సతీమణి ప్రశాంతిరెడ్డి కి కోవూరు అసెంబ్లీ టికెట్ ఇప్పుంచుకొన్నారు. దీంతో నెల్లూరు పార్లమెంట్ కు అభ్యర్థి దొరకక పోవడం తో జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి గా వేణుంభాక విజయసాయి రెడ్డి పేరు ను ప్రకటించారు. వైస్సార్సీపీ పార్టీ లో రెండవ స్థానం లో ఉన్న విజయసాయి రెడ్డి రావడం తో పార్టీ లో కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేసిన పార్లమెంట్ పరిధిలో ని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు ఖర్చు పెట్టకలిగిన అభ్యర్థి ని చూడాలని వారు అధిష్టానం దృష్టికి తీసుకుని వచ్చినా జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడం తో అభ్యర్థులు మిన్నకుండి పోవాల్సివచ్చింది. విజయసాయి రెడ్డి ని తీసుకొని తమ నియోజకవర్గాలలో కి వెళ్లారు. జగన్ మోహన్ రెడ్డి నొక్కే బటన్ లు సంక్షేమ పథకాలు, వాలంటీర్లు వల్ల తన విజయం కు డోకా లేదని విజయసాయి రెడ్డి భావించారు. క్షేత్ర స్థాయి లో నియోజకవర్గం లోకి అడుగుపెట్టిన విజయసాయి రెడ్డి కి ప్రజల తత్వం పూర్తిగా బోధ పడుతున్నట్లు తెలిసింది. కోవూరు నియోజకవర్గం లో తాను, స్థానిక అసెంబ్లీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లు చేసిన విమర్శలకు తెలుగుదేశం నేతలు విరుచుకుపడి ప్రతి విమర్శలు చేయడం తో పాటు కోవూరు నియోజకవర్గం పై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూర్తి స్థాయి లో కున్న పెట్టడం తో వైస్సార్సీపీ నేతలు తెలుగుదేశం పార్టీ లోకి వరస కట్టారు. ఈ వలసలు తో విజయసాయి రెడ్డి కలవరపాటుకు గురైనట్లు తెలిసింది. నెల్లూరు లో ప్రచారం లో కూడా విజయసాయి రెడ్డి ని ప్రజలు అభివృద్ధి పై నిలదీయడంతో సంక్షేమము, బటన్‌లు గురించి చెప్పిన ప్రజలు పట్టించుకోకపోవడంతో విజయసాయి రెడ్డి తన పరిస్థితి పై ఆలోచనలో పడ్డట్టు తెలిసింది. ఉదయగిరి నియోజకవర్గం లోని సీతారామపురంలో నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో జరిపిన రోడ్ షో విజయసాయిరెడ్డి కళ్ళు తెరిపిచ్చిందని చెబుతున్నారు. ఈ రోడ్‌షోలో పెద్దాయన విజయ సాయి రెడ్డి మాట్లాడుతారని చెప్పగానే ప్రజలు వెళ్లిపోవడం ప్రారంభించారు. వీరిని ఆపేందుకు వైస్సార్సీపీ నేతలు ఎంత తంటాలు పడిన ఫలితం సూన్యమైంది. పెద్దాయన మాట్లాడేటప్పుడు వెళ్ళద్దు అని చెప్పిన కూడా ప్రజలు వెలికిపోతున్నడంతో అందరికి భోజనాలు ఉన్నాయి ఎవ్వరు వెళ్ళవద్దు రండి.... రండమ్మా.... అంటూ మైక్ లో కూడా చెప్పారు. మరో వైస్సార్సీపీ నేత ఒక అడుగు ముందుకు వేసి నేను చెప్పిన దానికైనా వెనక్కు రండి అని భతిమిలాడుకోవాల్సి వచ్చింది. స్థానిక నేతలు అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉన్న కూడా జనం ఇంటి బాట పట్టడం పై విజయసాయి రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం. సంక్షేమము పేరు తో ఒక్కొక్క కుటుంబానికి తమ ప్రభుత్వం లక్ష రూపాయలు పైగా బటన్ లు నొక్కి డబ్బులు ఇచ్చిన కూడా ప్రజలు పట్టించుకోక పోవడం పై విజయసాయి రెడ్డి తమ నేతలు వద్ద ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలిసింది. క్షేత్ర స్థాయి లో ప్రజలు స్థానిక సమస్యలు పై నిలదీయడం తప్పా సంక్షేమాలు పట్టించుకోవడం లేదనే విషయం విజయసాయి రెడ్డి కి అర్థం అయింది. ఆత్మకూరు నియోజకవర్గం లో సైతం అక్కడి తమ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి కి ప్రజలు నిరసనలు తెలిపిన సంఘటనలు జరిగాయి. ఆత్మకూరు

మిగతా 2లో

# రూ.1500 కోట్లతో నెల్లూరు రూరల్ అభివృద్ధి చేస్తా

**- తెలుగుదేశంకు ఓటు వేస్తే అభివృద్ధికి మంగళం**
**- 12 నెలల్లో రూ.150 కోట్ల పైబడి అభివృద్ధి చేసి చూపించాం**
**- 32వ డివిజన్లో ఇంటింటా**
**ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**



**నెల్లూరు (మేజర్‌న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న తాను కేవలం12నెలల్లోనే 150 కోట్ల రూపాయలకు పైబడి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు చేసి చూపించానని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ ఆశీస్సులతో రానున్న ఐదేళ్ల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని 1500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి నెల్లూరు రూరల్ ప్రజలకు

మిగతా 2లో

# సాగరం టిడిపికి గట్టి దెబ్బ

**- వైసిపి గూటికి సీనియర్ నేత**
**- సడ్డా చేరికతో సర్వత్ర ఆసక్తి**
**- మారనున్న రాజకీయ పరిణామాలు**
**- ముందే చెప్పిన " సూర్య "**



ఆనంకు అసంతృప్తి సెగలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్) :** మండల టిడిపి కి గట్టి దెబ్బ తగిలింది. మూడు దశాబ్దాలకు పైగా పార్టీ కోసం సేవలందించిన సడ్డా రవీంద్రారెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఊహించని పరిణామం ఆ పార్టీ శ్రేణులను అవాక్కు అయ్యేలా చేసింది. ఇటీవల " ఆనంపై అసంతృప్తి సెగలు " అన్న సూర్య కథనం నిజమైంది. అనంతసాగర

మిగతా 2లో

కావ్యా రావాలి.... కావలి అభివృద్ధి జరగాలి..

# కావ్య గెలుపే లక్ష్యంగా ప్రజలు...

**ఎమ్మెల్యేగా కావ్యా రావాలని ప్రజలు ఎదురుచూస్తున్న.**



**కావలి మేజర్ న్యూస్:** రాజకీయాలలో ప్రారంభంలోనే సంచలనాలు సృష్టించి జనం మనిషిగా అన్ని వర్గాలలో సముచిత స్థానం పొందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి ,ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంతోమంది మందికి జీవన ఉపాధి కల్పించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్యా (డి.వి) కృష్ణారెడ్డి తాజాగా రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా తమ నియోజకవర్గానికే ఎమ్మెల్యే అభ్యర్థిగా కావలి నియోజకవర్గ ప్రజలు గెలుపే ధ్యేయం గా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నుంచి జిల్లా నెల్లూరు జిల్లా లో కావలి కావ్య కృష్ణారెడ్డి గెలుపు రేసులో ముందు ఉన్నారు. రాజకీయ వర్గాలలో చర్చ వేడిగా సాగుతుండగా , కావలి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా కార్యకర్తలు, నాయకులతో పాటు సాధారణ ప్రజలతోనే బలమైన సంబంధాలు ఉన్న నేపథ్యంలో కావలి నియోజకవర్గానికి

మిగతా 2లో

# పేదల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**- సీయం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం.**
**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి.**



5

**నేలటూరు గ్రామ పంచాయితీ కార్యాలయము**

ఆర్.ఓ.సి నెంబర్ 03-2024 టెండరు ప్రకటన తేది 30-03-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామ పంచాయతీ ఏరియా నందు 1.4.2024 నుండి 31.3.2025 తేది వరకు గ్రామ పంచాయతీ నందు వివిధ సేవలు నిర్వహించుటకు పత్రికా ప్రకటన ద్వారా టెండర్ దాఖలు చేయవలసిన తేది 31.03.2024 న తెలియజేయడమైనది. టెండర్ దాఖలు చేయువారు కార్యాలయం పనివేళల్లో దాఖలుపరచవచ్చును. చివరి దాఖలు అనగా 8.4.2024 సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండర్‌దారుల సమక్షము నందు సీల్డ్ టెండర్లు తెరువబడును. మిగిలిన నిబంధనలు మరియు వివరములు కార్యాలయము పని వేళలు నందు వచ్చి తెలుసుకొనవచ్చును. గ్రామ పంచాయతీకి సిబ్బందిని ప్రతిరోజు పంపవలెను. షరతులు వర్తించును. పై టెండర్‌లో ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం పంచాయతీ వారిది. టెండరు తేదిని టరపభుత్వం వారు సెలవుగా ప్రకటించిన ఎడల మరుసటి రోజు కార్యాలయము పని వేళల్లో స్వీకరించబడును.

| వ.నెం | వివరములు | టెండర్ ధరావత్తు రూ. ఒకరికి |
|---|---|---|
| 1 | పిడబ్ల్యూఎస్ పంపు ఆపరేటర్లు - 6 | రూ.100 |
| 2 | పారిశుధ్య కార్మికులు - 5 | రూ.100 |
| 3 | ఎలక్ట్రీషియన్ - 1 | రూ.100 |

సం/- ఎ.తులసి, పంచాయతీ కార్యదర్శి, నేలటూరు గ్రామ పంచాయతీ, ముత్తుకూరు మండలం.

# రూ.1500 కోట్లతో నెల్లూరు రూరల్ అభివృద్ధి చేస్తా

కానుకగా ఇస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 32వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దత్తు అందించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒకవేళ ప్రజలు పొరపాటున తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఎటువంటి అవినీతి లేకుండా అందిస్తున్న సచివాలయ వ్యవస్థ, ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాల లబ్ధిని అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థ కనుమరుగవుతుందని, అంతేకాకుండా ఇప్పుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద మధ్య తరగతి ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు రద్దు అవుతాయని ఆ విషయాన్ని ప్రజలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి రౌడీలు, భూ కబ్జాదారులు, అవినీతిపరులు, నమ్మకద్రోహులకు అవకాశం ఇవ్వదని, నిత్యంప్రజాసంక్షేమం, మన ప్రాంతాల



అభివృద్ధిని చేసే మంచి వ్యక్తులకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పెద్ది ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏఎంసి చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఉదయగిరి నరసింహులు గౌడ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, అలగర ప్రభాకర్, దాసరి రాజేష్, మాణిక్యం సతీష్, బెల్లంకొండ వెంకయ్య, బాబ్జి పాల్గొన్నారు.

# సాగరం టిడిపికి గట్టి దెబ్బ

మండలం ఆది నుండి కాంగ్రెస్ కు కంచుకోటలా ,ఆపై వైసిపి పార్టీకి మంచి పట్టు ఉన్న పరిస్థితి.మండలంలో అందుకు సమాంతరంగా టిడిపి పార్టీ స డ్డా రవీంద్రారెడ్డి నాయకత్వంలో బలమైన క్యాడర్ ను కలిగి వివిధ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తూ వస్తోంది.నమ్ముకున్న పార్టీ కోసం ఎన్ని కష్టాలు వచ్చినా ఎవరెంత ప్రలోభ పెట్టిన మొక్కవోని దీక్షతో ముందుకు సాగిన నమ్మకమైన నేతలు, కార్యకర్తలు మండల టిడిపిలో ఉన్నారు. ఇలా వారందరిని కలుపుకొని పోయే మండల టిడిపి నాయకుడిగా, అధ్యక్షుడిగా రవీంద్రారెడ్డికి ఓ ప్రత్యేక చరిష్మా ఉంది.అలాంటి కరుడుగట్టిన నాయకుడు టిడిపిలో బాంబు పేల్చి వైసిపి లోకి జంప్ అనే హఠాత్పరిణామం ఇరువురి నేతల్లో కొందరికి మింగుడు పడని పరిస్థితి. తన అనుచరులకు, అభిమానులకు తమ నాయకుడి నేడు తీసుకున్న ఏకపక్ష నిర్ణయం ఎంతో కొంత అసంతృప్తి అసహనం ఇచ్చింది అనడంలో సందేహం లేదు.

**కీలక పాత్ర రాపూరు దే..** గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ నాయకులతో ఉన్న విభేదాలు, మనస్పర్ధలు నేపథ్యంలో రవీంద్రారెడ్డి పార్టీ సమావేశాలకు కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మండల అధ్యక్ష పగ్గాలు వేరొకరికి అప్పగించిన నాటి నుంచి పార్టీకి మరింత దూరమయ్యాడు. ఇటీవల మరల మండలం అధ్యక్షుడిగా పునరాగమనం అయిన గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాలు, మనసును గాయపరిచిన సందర్భాలు, దక్కని ప్రాధాన్యత ప్రధాన పార్టీని వీడేందుకు కారణంగా ఉన్నది. గతంలో ఎమ్మెల్యే దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి, వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, పలువురు సీనియర్ నాయకులు సాదరంగా పలుమార్లు తమ పార్టీలోకి రావాలంటూ రవీంద్రారెడ్డికి స్వాగతం పలికారు. వ్యక్తిగత అభివృద్ధితోపాటు పార్టీలో సముచిత స్థానం ప్రత్యేక గుర్తింపు ఉంటాయని ఆ నేతలంతా మంతనాలు చేసి ఉన్నారు. అయితే ఎన్ని కష్టాలు వచ్చినా, ఇబ్బందులు ఎదురైనా తన మాతృ పార్టీని వీడే ప్రసక్తే లేదని సడ్డ అప్పట్లో కరాకండిగా చెప్పి ఉన్న పరిస్థితి ఉన్నది. అయితే తరవాత కాలక్రమంలో తనను దూరం పెడుతూ వచ్చిన పార్టీ పై అసంతృప్తి, అసహనం పెరుగుతూ పూర్తి విరక్తిని కలిగించింది అన్న అభిప్రాయం వారి అనుచరుగణంలోనే వినవస్తోంది. భాగంగా టిడిపి ఆత్మకూరు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఆనం మండలానికి ఇటీవల విచ్చేసిన సమయంలోను రవీంద్రారెడ్డి ముబావంగానే వ్యవహరించారు. మండల బాధ్యతలు మరల అప్పగించిన తనను కాదని తన అనుచర గణంతో ఆనం ప్రత్యేకంగా మంతనాలు సాగిస్తూ ఉండటం కూడా మరో కారణంగా ఉంటుంది. ఈ తరహా తీరు తెన్నులతో ఇక పార్టీలో మన లేక ఎవరు ఊహించని నిర్ణయం తీసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇక వైసిపి కండువా వేసుకోవడంలో తన మామ జిల్లా తెలుగు రైతు సంఘం నాయకులు రాపూరు సుందర రామిరెడ్డి కీలక భూమిక పోషించారు.భాగంగా నెల్లూరు జిల్లా వైసిపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి సమక్షంలో, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మామ, అల్లుళ్లు ఇద్దరు సైతం పార్టీలో చేరారు.

**మారనున్న రాజకీయ పరిణామాలు...** ఓ బలమైన నాయకుడిగా గ్రామాలలో తనకంటూ నమ్మకమైన వర్గం కలిగివున్న రవీంద్రారెడ్డి సైకిల్ ను వీడి ఫ్యాన్ క్రిందకు రావడం మండలంలో రాజకీయ పరిణామాలను దారి తీయనున్నది. రవీంద్రారెడ్డి వైసీపీలోకి వెళ్లాడంట అన్న వార్త సోషల్ మీడియా ద్వారా దావానంగా వ్యాప్తి చెందడం జరిగింది. వెంటనే ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేశారు.సడ్డ పై అభిమానం ఉన్న వారు ఆయనతోనే మా పయనం అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొంత ప్రథమ శ్రేణి నాయకులు ఇప్పటికే ఆనం తో టచ్ లో కి వెళ్లిపోయాము కదా ఏం చేద్దాం అన్న మీమాంసలో పడ్డారు. అనంతసాగరంలో పరిస్థితులను గమనిస్తే ఈ తరహా ఆకస్మిక చేరిక ప్రకటనతో ఆయన అభిమాన గణం ఇంకా ఆ షాక్ నుంచి కోలుకోలేదు.

**ముందే చెప్పిన"సూర్య"...**గత సోమవారంమండలంలోటిడిపిఅసమతి రాగంపై నేటి దిన పత్రిక సూర్యలో" ఆనంపై అసంతృప్తి సెగలు " ఓ కథనం ప్రచురితం అయింది. సీనియర్ నాయకుని ప్రక్కన పెట్టి కొత్తవారికి మండల పగ్గాలు అప్ప జెప్పడం, అభిమానుల్లో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తిని రగిలించాయి. ఆనం నే అందుకు కారణం మరలా అలాంటి పరిస్థితులే వస్తాయి. ఏం చేయా లో తెలియని పరిస్థితి నెలకొని ఉన్నదని. ఓటింగ్ విషయంలో ప్రభావం చూపుతా యని పార్టీలో కొనసాగే పరిస్థితులపై ఆలోచన చేస్తున్నారని కథనం రాయడం జరిగింది. సడ్డ చేరిక ప్రస్తుతం ఉన్న సీనియర్ వైసీపీ నాయకులకు ఏమాత్రం రుచిస్తుందో, తనతో పాటు ప్రతి విషయంలోనూ వెన్నంటి సాగిన అభిమాన, అనుచరుగణం నేడు కూడా పయనిస్తారా అన్న విషయం వేచి చూడాలి.

# అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు...

### అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు...

### జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి,

మనుబోలు(మేజర్ న్యూస్ )అక్రమ రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర రెడ్డి అన్నారు. ఆయన శనివారం రాత్రి మండలంలోని జాతీయ రహదారిపై బద్దెవోలు క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ని పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందజేశారు. విధులు నిర్వహించేటప్పుడు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.చెక్ పోస్టు లలో షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహిస్తున్నందున నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు.అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. తనిఖీ చేయవలసిన విధివిధానాలపై చెక్ పోస్టు సిబ్బందికి పలు సూచనలు అందజేసారు. యం.సి.సి రూల్స్ ను అనుసరించి సదరు చెక్ పోస్ట్ ల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీ చేయడం జరుగుతున్నదన్నారు.ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా గాని లేదా టోల్ ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి, లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలకు ఆయన సూచించారు . ఆయన వెంట నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయులు రెడ్డి,మనుబోలు యస్ ఐ అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పునరాలోచనలో విజయసాయి రెడ్డి...?

నియోజకవర్గంలోని సంగం మండలం దువ్వూరు గ్రామంలో దళిత మహిళలు సాగు, త్రాగు నీటి కోసం విక్రమ్ రెడ్డి నీలాదీశారు. విక్రమ్ రెడ్డి ని నిలదీసిన వారందరు సంక్షేమ పథకాల లబ్దిదారులు కావడం విశేషం. తన పార్లమెంట్ పరిధిలో ని కోవూరు, ఉదయగిరి, నెల్లూరు సిటీ నియోజకవర్గాలలో తనకు జరిగిన అవమానాలతో పాటు మిగిలిన అసెంబ్లీ స్థానాలలో తమ పార్టీ అభ్యర్థుల నిలదీతలు విజయసాయి రెడ్డి ని పోటీ పై పునరాలోచనలో పడేలా చేశాయని సమాచారం. ఇప్పటికే విజయసాయి రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిస్థితి ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ద్రుష్టి కి తీసుకెళ్లినట్లు సమాచారం. తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తమ పార్టీ అభ్యర్థుల పాలిట శ్రీరామ రక్ష అని గట్టిగా పనిచేసి గెలిచి రావాలని జగన్ మోహన్ రెడ్డి విజయసాయి రెడ్డి కి సూచించినట్లు సమాచారం. నామినేషన్ ల సమయం కు ఈ సమస్య ఒక కొలిక్కి వచ్చి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి గా విజయసాయి రెడ్డి కొనసాగుతారా..... లేక కొత్త అభ్యర్థి రంగం లోకి వస్తారా అనే విషయం పై కొంత కాలం వేచి చూడాల్సిందే.

## కావ్యా రావాలి.... కావలి అభివృద్ధి జరగాలి.. కావ్య గెలుపే లక్ష్యంగా ప్రజలు.





టిడిపి అభ్యర్థిగా అభ్యర్థిగా కావ్యానే గెలిపించుకోవాలని నియోజకవర్గ ప్రజలు కరాకండిగా కోరుకుంటుండగా రాజకీయ వర్గాలలోను జోరుగా చర్చలు సాగుతున్నాయి. 2006 సంవత్సరంలో ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలంలో ఉద్దండుల్కైన రాజకీయ నాయకులు ఒక పక్క ఉన్నప్పటికి ఒక్క వ్యక్తిగా వారిని ఎదుర్కొని ఎంపిపిగా పదవిని అలంకరించగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జనం మనిషిగా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారు. అప్పట్లో అధిక వర్షాలతో మండలంలో పలు చోట్ల చెరువులు తెగిపోయి నీరంతా దిగువకు వెళ్ళిపోగా తన స్వంత నిధులతో ప్రత్యేకంగా కాలువలు తవ్వించి, తాత్కాలికంగా గండ్లు పూడ్పించి పంట చేతికి వచ్చేలా చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అలాగే విద్య, వైద్యం, వ్యవసాయం సంబంధిత విభాగాలలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సేవలు రైతులకు సత్వరం అందేలా దృష్టిపెట్టగా సహకార సంఘాలను అన్ని విధాలుగా బలోపేతం చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కావ్యదే. అలాగే జలదంకి మండలానికి సంబంధించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను మంజూరు చేయించి అప్పట్లోనే రాష్ట్రంలోనే ప్రత్యేక వ్యక్తిగా గుర్తింపు పొందగా, ప్రజల సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా పనిచేసారు. అంతేకాకుండా తన కావ్యా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించగా, ఉదయగిరి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పల్లె పల్లెలో ప్రతి ఒక్క ఇంటింటికి సేవలు అందించారు. అదే విధంగా కావలి, ఉదయగిరి రెండు నియోజకవర్గాలలో ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో కులమతాలకు అతీతంగా తనను సంప్రదించి ఆయా కార్యక్రమ కమిటీల నిర్వాహకులకు చేతన్కైనంత సహాయ సహకారాలు అందించగా ఎంతగానో ప్రజల ప్రేమాభినాలు పొందారు. ముఖ్యంగా తనను నమ్మిన కార్యకర్తలకు ఎంత కష్టకాలం అయినప్పటికి అండగా నిలిచి వారికి ఎంత నమ్మకాన్ని కల్పించగా నేడు నియోజకవర్గంలో ఎవరైనా తనకు కావ్యా అండదండగా ఉన్నారన్న నమ్మకాన్ని సంపాదించుకొన్నారు. ఇదే ఆయన రాజకీయ ప్రస్థానానికి ప్రధాన అండగా నిలుస్తుండగా కావలి నియోజకవర్గానికి అభ్యర్థిగావచ్చాడు అంటూ చెప్పుకుంటుండటం ఆయన చరిష్మాకు నిదర్శనంగా పలువురు రాజకీయ విశ్లేషకులు సైతం చెపుతున్నారు. కాగా పై విషయాలు అన్నీ గమనించుకుంటే కావ్య కృష్ణారెడ్డి గెలుపు తథ్యమని పలువురు రాజకీయ నాయకులు విశ్లేషకులు చెబుతున్నారు.

# వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**-స్పాట్ వాల్యుయేషన్ కు ఎగ్జామినర్లను పంపండి.**

**-అడ్మిషన్ల ప్రకటనలతో తల్లిదండ్రులు మోసపోవద్దు-అర్ ఐ ఓ డాక్టర్ ఏ. శ్రీనివాసులు.**

**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల క్రింద నడుస్తున్న జూనియర్ కళాశాలలకు 29-03-2024 నుండి 31-5-2024 వరకు వేసవి సెలవులు ప్రకటించడ మైనదని, ఈ సమయంలో ఇంటర్మీడియట్ బోర్డు అనుమతితో నడపబడుతున్న అన్ని జూనియర్ కళాశాలల్లో ఏ విధమైన తరగతులు నిర్వహించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించే కళాశాలలపై కఠినచర్యలు తీసుకోబడునని నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.వేసవి సెలవుల అనంతరం అన్ని జూనియర్ కళాశాలలు 2024 - 25 విద్యా సంవత్సరానికి 1-6-2024వ తేదీన పునః ప్రారంభించబడతాయని,ఈ సెలవుల్లో నీట్ , జేఈఈ, బ్రిడ్జ్ కోర్సుల పేరుతో కోచింగ్ కానీ, తరగతులు కాని ఈ కళాశాలల్లో నిర్వహించకూడదని ఆయన తెలియజేశారు.

**స్పాట్ వాల్యుయేషన్ కు ఎగ్జామినర్లను పంపండి.**

మార్చి 2024 లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన స్పాట్ వాల్యుయేషన్ ఈ నెల 9వ తేదీ నుండి జరుగుతున్నదని, ఎగ్జామినర్లగా నియమింపబడిన లెక్చరర్లనం దరినీ తప్పనిసరిగా రిలీవ్ చేసి పంపాలని ప్రిన్సిపాళ్ళను, కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు. రిలీవ్ చేయని ఎగ్జామినర్లకు రోజుకి 1000 వంతున జరిమానా విధించబడుతుందని, సంబంధిత కళాశాలల ఆఫిలియేషన్ ను రద్దు చేయడానికి కూడా సిఫార్స్ చేయబడుతుందని అర్ ఐ ఓ తెలియజేశారు.ఇప్పటికి కూడా రిలీవ్ చేయని ఇంగ్లీషు, మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ అధ్యాపకులను వెంటనే నెల్లూరు స్టోన్ హౌస్ పేట లోని కె ఏ సి కళాశాలలో జరుగుతున్న స్పాట్ వాల్యుయేషన్ కు పంపాలని ప్రిన్సిపాళ్ళను ఆయన ఆదేశించారు.పై అంశాలకు సంబంధించి నెల్లూరు పట్టణంలోని నారాయణ, శ్రీ చైతన్య, విశ్వ సాయి, యస్ ఆర్, అర్ యన్ అర్ కళాశాలలను సందర్శించి సంబంధిత ప్రిన్సిపాళ్ళతో మరియు విద్యార్థులతో ఆయన మాట్లాడారు.

అడ్మిషన్ల ప్రకటనలతో తల్లిదండ్రులు మోసపోవద్దు.

జిల్లాలోని కొన్ని కార్పొరేట్ మరియు ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు, 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కొరకు మోసపూరిత ప్రకటనలతో తల్లిదండ్రులను మభ్యపెడుతున్నట్లు, అడ్మిషన్లు చేస్తున్నట్లు త మదృష్టికి వచ్చిందని, అటువంటి అసత్య సమాచారంతో తల్లిదండ్రులు మోసపోయి తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని ఈ సందర్భంగా అర్ ఐ ఓ తల్లిదండ్రులకు సూచించారు. జూన్ 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డు ఎటువంటి అడ్మిషన్ షెడ్యూలు ను విడుదల చేయలేదని, దీనితో సంబంధం లేకుండా జరిగే అడ్మిషన్లకు బోర్డు బాధ్యత వహించదని ఆయన తెలియజేస్తూబీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరుపుతూ, తరగతులు నిర్వహించే జూనియర్ కళాశాలలపై బోర్డ్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడునని యాజమాన్యాలను హెచ్చరించారు. తమ పిల్లలను ఏదైనా కాలేజీలో చేర్చే ముందు ఆ కళాశాల లేదా హాస్టల్ కు బోర్డ్ అనుమతులు ఉన్నాయో లేదో తెలుసుకోవాలని సరైన సమాచారం తెలుసుకోకుండా పిల్లలను చేర్చితే, తరువాత సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన సూచించారు. జిల్లాలోని జూనియర్ కళాశాలలకు సంబంధించి ఏదైనా సమాచారం కావలసినవారు, అర్ ఐ ఓ కార్యాలయంలోని 0861-2320312 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

## బెల్ట్ షాపుపై పోలీసుల మెరుపు దాడులు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలం లోనే చెన్నారెడ్డి పల్లి గ్రామంలో బెల్ట్ షాపుపై శనివారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 25 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకొని ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.రామకృష్ణ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఏదైన సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ దాడులో రైటర్ సుబ్బారావు , సిబ్బంది షరీఫ్ , రమేష్ లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గెలిపించండి



**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )**బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ 10వ వార్డు లో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ-జనసేన-బీజేపీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి మద్దతుగా వారి కుమార్తె నీలిమ జోరుగా ప్రచారం చేస్తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని ఆశీర్వదించాలని ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఇద్దరినీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బి.జె.పి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరిహద్దులో జవానుకు ఉన్నంత దేశభక్తి ప్రతి జనసైనికులకి ఉంది



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు సిటీ సుబేదారు పేట నందు గల జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కార్యాలయం లో20 మంది యువత జనసేన పార్టీ లోకి చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు కానీ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గాని ఏ మాత్రం ఆటంకం కలిగించబోరు వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనాన్ని పెంచేందుకే ప్రజా ప్రభుత్వాన్ని మనం ఎన్నుకోవాలి సొంత ఆర్థిక ప్రయోజనాలకో మరే ఇతర ప్రలోభాలకు లొంగి పార్టీ మారిన ఒకరిద్దరి వల్ల జనసేన పార్టీకి గాని పవన్ కళ్యాణ్ కి కానీ నష్టం కలగదు యువతను సరైన మార్గంలో నడిపించగి రాష్ట్ర అభివృద్ధిని సాధించగల నాయకుడు పవన్ కళ్యాణ్ గారే అని తెలుసుకున్న యువత ఎప్పటికీ జనసేన పార్టీతోనే ఉంది సొంత ప్రయోజనాల కోసం కాక రాష్ట్ర అభివృద్ధి కోసం అడుగులు వేస్తున్న పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశాన్ని అనుసరించి ప్రజా ప్రభుత్వానికి గెలిపించేందుకు ఆయా నియోజకవర్గాల్లో ఉమ్మడి అభ్యర్థులకు గెలుపుకు తామంతా కృషి చేస్తాం గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగం లేక అల్లాడుతున్న యువతకు ప్రజా ప్రభుత్వంలో సరైన అవకాశాలు కల్పించబోతున్నారు..జనసేన పార్టీలో ఎంతమంది చేరినా కూడా వారికి సరైన గుర్తింపు లభించేటట్లుగా ప్రజల పక్షాన పోరాడే ఒక శక్తిగా యువకులను జనసేన పార్టీ పెద్దలు తీర్చిదిద్దుతారని తెలిపారు ఈ కార్యక్రమం లో చేరిన ప్రసాద్, మహేష్,లక్ష్మయ్య,నారాయణ తదితర యువతను జనసేన పార్టీలోకి మోటివేట్ చేస్తున్న యువ నాయకులు ప్రసన్న,హేమచంద్ర యాదవ్, షాజహాన్, మౌనిష్, ప్రశాంత్ గౌడ్ ను వారు అభినందించారు.

# మరుగునపడిన కాపుల రిజర్వేషన్ నిర్ణయం

**-రాష్ట్రంలో 21.15శాతం కాపు జనం**

**-ఎన్నికలవేళ కనికరిస్తారా**

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** రాష్ట్రంలో 21.15శాతం మంది జనాభాగా ఉన్నామని చెబుతున్న కాపులు నాలుగుదశాబ్దాలుగా తమను బిసిల జాబితాలో చేర్చాలన్న ఉద్యమాలు ఉవ్వెత్తున నిర్వహించగా అందరూ హామీలిచ్చారే తప్ప అమలుకు నోచుకొనకపోగా ఈ అంశం మరుగునపడిందని, మళ్ళీ ఉద్యమానికి సిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని కాపుసంఘ నాయకులు పలువురు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో కీలకంగా మారుతున్న కాపులు ఎన్నికల అనంతరం కరివేపాకులాగా అవుతున్నారని వారభిప్రాయపడుతున్నారు. అనాదిగా ఎన్నో ఉద్యమాలు జరిగినా కాపుసంఘ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దాదాపు20లక్షల మందితో మహోద్యమం, దీక్ష నిర్వహించగా నాటి ప్రభుత్వం ఉద్యమాన్ని అణగదొక్కిందని, దీక్షను భగ్నం చేశారని, హింసాత్మకంగా వ్యవహరించారని, అక్రమకేసులు బనాయించారని వారు ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలోని పాతజిలాఇలవారీఆగా చూస్తే నెల్లూరుజిల్లాలో 15శాతం, అనంతపురంలో 20, చిత్తూరులో 22, కడపలో 25, తూర్పుగోదావరిలో 25, గుంటూరులో 20, కృష్ణాలో 20, కర్నూలులో 15, ప్రకాశంలో 20, శ్రీకాకుళంలో 20, పశ్చిమగోదావరిలో 23, విశాఖపట్టణంలో 22, విజయనగరం జిల్లాలో 28శాతంగా కాపులున్నారని చెబుతుంటారు. అయితే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వం నుండి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన ఇబిసిలకు 10శాతం రిజర్వేషన్లో 5శాతం కాపులకు కేటాయించేలా నిర్ణయించి ఈమేరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి పంపారని, అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ అంశాన్ని కనుమరుగుచేశారని వారు చెబుతున్నారు. కానీ 50శాతం రిజర్వేషన్ అనేది రాష్ట్ర ముఖ్యమంత్రుల చేతుల్లో లేదని, అయితే కేంద్రప్రభుత్వం కూడా అనాదిగా ముక్తకంఠంతో కోరుతున్న కాపుల బిసి రిజర్వేషన్ విషయం పట్టించుకోవడం లేదని, ఏ ప్రజాప్రతినిధి కూడా అందుకు యత్నించడం లేదని, కాపు,తెలగ,బలిజ,ఒంటరి పేర్లతో రాష్ట్రంలో అధికంగా ఉన్న తమను ఎన్నికల సమయంలో ఓట్‌బ్యాంకుగా వాడుకునేందుకు యత్నింస్తుంటారని, బుజ్జగిస్తుంటారని, అంతర్గతకలహాలు సృష్టిస్తుంటారని, పబ్బంగడుపుకొని వదిలేస్తుంటారని కాపు సంఘ నాయకులు వెళిశెట్టి శ్రీహరిరాయల్ తదితరులు చెబుతుంటారు. కాపులు రాజకీయంగా ఎదిగితే తమ మనుగడకు ముప్పుగా భావించి అన్ని రాజకీయపార్టీల వారు బిసిల జాబితాలో చేర్చకపోగా ఉద్యమాలను అణగదొక్కుతుంటారని, కాపుల పట్ల అభిమానం చూపినట్లే నటించి కాలంగడుపుకుంటుంటారని వారు ఆవేదనతో వ్యాఖ్యానిస్తున్నారు. కాపులకు రిజర్వేషన్ లేనందున విద్య,ఉద్యోగాల్లో అవకాశాలు కోల్పోతున్నామని వారు వాపోతున్నారు. గతంలో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కాపులకు బిసి రిజర్వేషన్ కల్పించగా మద్రాసురాష్ట్రం నుండి విడిపోయినప్పటినుండి కాపులపై కుట్రపన్నారని, రిజర్వేషన్ సౌకర్యం రద్దుచేశారని, ఎలాంటి కమీషన్‌లు కూడా లేకుండా రద్దు చేశారని, ఉద్యమించిన కాపులకు కాసుబహ్మానందరెడ్డి, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌టిరామారావు, నారా చంద్రబాబునాయుడు తదితరులు హామీలిచ్చినా అమలు చేయలేదని, జగన్మో హన్‌రెడ్డి అసలు పట్టించుకొనకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారని వారంతా ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలో 1910నుండి 1956వరకు, 1961నుండి 1966వరకు తెలగ,బలిజ,కాపులు బిసిల జాబితాలో ఉండేవారని, అనంతరం ఎలాంటి కమీషన్‌ల నివేదికలు లేకుండానే రద్దు చేశారని, అన్నిరంగాల్లో వెనుకబడిన కాపు,బలిజ,తెలగ,ఒంటరి సంఘీయులు బిసిల జాబితానుండి తొలగించినందున విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా ఫలితం లేకపోయిందని, ఎవరూ కనికరించలేదని కాపులు తీవ్ర మనోవేదనతో ఉన్నారు. తమ రిజర్వేషన్లపై 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయనందున తాము తీవ్రంగా నష్టపోతున్నామనికర్నాటక,తమిళనాడుల్లాగా రిజర్వేషన్ 69శాతంకు పెంచాలని కోరినా, 2004,2009లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని వారు మనోవేదన చెందుతున్నారు. కాపుల్లో కొన్ని కులాలు కొన్ని జిల్లాల్లో బిసిలుగా, మరికొన్ని జిల్లాల్లో ఓసిలుగా ఉన్నారని, అందరికీ రిజర్వేషన్ సౌకర్య సాధనకు మళ్ళీ అదునుచూసి ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు తమ రాష్ట్ర నాయకులు యోచిస్తున్నారని వారు చెబుతున్నారు. మరి ప్రభుత్వం వారి విషయం పరిశీలిస్తుందేమో చూడాల్సి ఉంది.

## టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం నుంచి రాష్ట్ర టిడిపి రైతు సంఘం ఉపాధ్యక్షుడు రావూరి సుందరరామిరెడ్డి, అనంతసాగరం మండల టిడిపి కన్వనర్, సద్దా రవిచంద్రరెడ్డి, జనసేన నాయకుడు ఎస్.కే ఖజావాలి, ఎ.ఎస్ పేటకు చెందిన జూనియర్ బాషా ఈ రోజు పార్టీలో చేరారు.అలాగే ఆత్మకూరు టౌన్ యవనాయకుడు ప్రణిత్ నేతృత్వంలో 150 మంది యువకులు పార్టీలో చేరారు.వారందరికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి శ్రీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో జిల్లా కార్యలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలోకి ఆహ్వానించారు.ద

## అపరాధ రుసుము మాఫీ" కి రేపే చివరి రోజు

## చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### - కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం 2023 - 24 రెండవ అర్ధ సంవత్సరం వరకు పన్నులపై విధించిన అపరాధ రుసుము (వడ్డీ) ను ఏక మొత్తంలో చెల్లింపుతో వడ్డీ మాఫీకి ఆదివారం చివరి రోజని, పన్ను చెల్లింపుదారులు ఈ అత్యుత్తమ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సూచించారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు, అమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరానికి తేది. 31-03-2024 లోపు ఏకమొత్తంలో చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు, ఈనెలలో మిగిలిన కేవలం 1 రోజులో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ది పొందాలని కమిషనర్ కోరారు.పై తెలిపిన పన్నులను నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్నుల వసూల కౌంటర్ తో పాటు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 వరకు చెల్లించవచ్చునని, అదేవిధంగా పన్నులను ఆన్-లైన్ ద్వారా (https://cdma.ap.gov.in/) నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్ / క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ, UPI ద్వారా కానీ చెల్లించవచ్చని తెలిపారు. మార్చి నెల ముగిసేందుకు ఉన్న చివరిరోజును సద్వినియోగం చేసుకుని, నగర పాలక సంస్థ రెవెన్యూశాఖ అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను చెల్లింపుదారులను నేరుగా కలిసి బకాయిల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా మంచినీటి కుళాయి, డ్రైనేజీ పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అమెనిటీస్ కార్యదర్శులకు సూచించారు. కుళాయి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి వారి మంచినీటి సరఫరా కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలోడిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజినీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, రెవెన్యూ అధికారులు, సచివాలయం అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐదు మంది ఎంపీటీసీలు వైసిపిని వీడి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి చేరిక..!

### వింజమూరు మండల పగ్గాలు ఇక టిడిపి వే..!

### ప్రజా గళం సాక్షిగా చెబుతున్న వింజమూరు మండలంలో వైసిపి ఖాళీ కాబోతోంది..!

### ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజా చైతన్యం కోసం తలపెట్టిన ప్రజాగళం దద్దరిల్లింది. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి తెలుగు తమ్ముళు జనసైనికులు బిజెపి నాయకులు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున వింజమూరు పట్టణానికి చేరుకొని ప్రజా గళం సభను ప్రజా గర్జన గా మార్చారు. ఇసుక వేస్తే రాలని జనం చంద్రబాబు ప్రసంగానికి జేజేలు పలికారు. నారా చంద్రబాబు నాయుడు మాటలు ఆసక్తిగా విన్నారు. జాబు కావాలంటే బాబు రావాలన్నారు. పెద్ద ఎత్తున టిడిపికి అనుకూలంగా నినాదాలు చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వింజమూరు మండలానికి చెందిన ఐదు మంది వైసిపి.ఎంపీటీసీలు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపిలో చేరిన వారిలో సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి వనిపెంట హైమావతి బసిరెడ్డి సుమలత యాకసిరి భవాని సాదం మౌనిక కాటం ప్రసన్న వింజమూరు మండలం ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు. సాదం మౌనిక జనసేన పార్టీ తరఫున గెలిచినప్పటికీ వైసీపీ అనుబంధంగా వ్యవహరిస్తుంది. ఆమె చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకుంది.వింజమూరు మండలంలో మంచి పట్టున్న నాయకుడిగా పేరుపొందిన వనిపెంట సుబ్బారెడ్డి టిడిపిలోకి రావడంతో ఆయన అనుచర వర్గం హర్షం వ్యక్తం చేస్తుంది. జననేతగా పేరున్న వనిపెంట సుబ్బారెడ్డి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన సత్తాను సాట నున్నారు. గత ఎంపీపీ ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో ఇప్పటికే రుజువు చేసుకొని ఉన్నారు. ఏప్రిల్ 10వ తేదీ లోపల భారీ ఎత్తున వైసిపి సీనియర్ నాయకులు టిడిపి చేరెందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా గళం సాక్షిగా చెప్తున్నాను. వచ్చే పదిరోజుల్లో వింజమూరు మండలంలో వైసిపి ఖాళీ కావడం ఖాయమని ఘంటా పదంగా తెలిపారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విశ్వాసం కోల్పోయారని ఉదయగిరి ప్రజల దీవెనలతో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు సభ సాక్షిగా తెలిపారు. ఉదయగిరిలో నేను నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలవడం తథ్యం అని రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని యువతకు ఉద్యోగాలు వస్తాయని, మెట్ట ప్రాంతానికి సాగు త్రాగునీరుతోపాటు సమ్మర్ స్టోరీస్ ట్యాంకు నిర్మాణం జరుగుతుందని ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా మారుస్తానని పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అన్ని అంశాలపై అవగాహన

### - రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఎన్నికల శిక్షణా తరగతుల నిర్వహణతో అధికారులకు అన్ని అంశాల్లో అవగాహన కల్పించామని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్, ఐ,ఏ,యస్., తెలిపారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, సెక్టర్ అధికారులకు స్థానిక డి.కె. మహిళా కళాశాలలో ఎన్నికల శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు శిక్షణ తరగతులను నిర్వహించి పి.ఓ, ఏ.పి.ఓ ల విధివిధానాలను వివరించారు. శిక్షణలో అన్ని అంశాల పట్ల ఉత్తమ తర్ఫీదు ట్రైనర్స్ ద్వారా ఇచ్చామని, సందేహాలకు తావులేకుండా మాస్టర్ ట్రైనర్స్ క్షుణ్ణంగా వివరించారని తెలిపారు.శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరీయల్ పరిశీలించుకోవడం, మెటీరీయల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్. ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్ మెంట్, వి.వి. ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు, హౌస్ ఆఫ్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఈ.ఆర్.ఓ.లు వెంకటేశ్వరరావు, ప్రసాదరావు,టి.పి.ఆర్.ఓ. ప్రసాద్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమం చేసినట్టు నిరూపిస్తే అభ్యర్థిగా విరమించుకుంటా సవాల్ విసిరిన ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శనివారం తన గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి శుక్రవారంజరిగిన ప్రజా గళం సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలకు శనివారం సవాల్ విసిరారు. కావలి నియోజకవర్గం లో బోగోలు మండలంలో ఎక్కడైనా నేను భూమి ఆక్రమించుకొని ఉంటే దాన్ని నిరూపిస్తే నేను వైసిపి అసెంబ్లీఅభ్యర్థిగా విరమించుకుంటాన లేకపోతే మీరు విరమించుకుంటారా అని సవాల్ విసిరారు.కావలికి చేసిన అభివృద్ధి ఏమిటిఅనిఆయన ప్రశ్నించారు. 40 సంవత్సరాలు అనుభవం ఉన్న చంద్రబాబు ఎవరో రాసిన స్క్రిప్ట్ చదవడం విడ్డూరంగా ఉందని, మూడుసార్లు సీఎం గా చేసిన చంద్రబాబు నాయుడు చేసిన రాష్ట్ర అభివృద్ధి కావలి నియోజకవర్గం అభివృద్ధి తెలపాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు బీసీలకు టికెట్ ఇస్తే పారిపోయిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని ఆయన అన్నారు కావలికి వచ్చి ప్రజలకు చేసిన ఏమిటి కావలి నియోజకవర్గం చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి కానీ అది మరిచి ఇష్టము వచ్చినట్టు మాట్లాడటం సరికాదని ఇకనైనా బానిస మాటలకు స్వస్తి పలకాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు.....



నెల్లూరు (మేజర్ న్యూస్)-నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డినెల్లూరు సిటీ నియోజకవర్గం 54వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పొంగూరు నారాయణలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నిజమైన అభివృద్ధి జరగాలంటే ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా నారాయణ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కుంటుబడిపోయిన వ్యవస్థలన్నీ రెండు నెలల్లో ఏర్పడనున్న కూటమి ప్రభుత్వంలో బాగవుతాయని అన్నారు. ప్రభుత్వ పెన్షనర్లు, ఉద్యోగులు కూడా ఒకటో తేదీ వస్తుందంటే తమ నెలవారీ అవసరాలకు, ఈఎంఐలకు దిక్కుతోచని పరిస్థితిలోకి వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని, గత నాలుగేళ్లుగా ఒక్క నెలలో కూడా ఒకటో తేదీన జీతాలు వేసిన పాపాన పోలేదని అన్నారు. రానున్న ప్రభుత్వంలో రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు, సాధారణ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తారని, వైసీపీ ప్రభుత్వంలో లాగా అడ్డగోలు అప్పులకు వెళ్లరని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి



**చేజర్ల, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా చేజర్ల జాబియా మసీదులో ముస్లీం సోదరులతో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటిచే ముస్లీం మత పెద్దలు, మైనారిటి నాయకులు దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే మేకపాటి ముస్లీంలతో కలసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్నంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోర ఉపవాసదీక్షలు ఉన్న ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని, మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లీం సోదరులు ఇదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెండిపల్లి జయంతి నాయకులు ఉడతా చిన్న రత్తయ్య, జడ్పిటిసి సభ్యులు పార్థసారథి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్రెడ్డి సుధాకర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే "కంచర్ల"ను కలిసిన "ఆనం"



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, సీనియర్నాయకుడు, వైసిపిలో ఉంటున్న కంచర్ల శ్రీహరినాయుడును శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కలిశారు. వారిరువురిది గురుశిష్యుల బృందం కాగా ఆనం తెలుగుదేశం అభ్యర్థికావడంతో ఆయన కూడా ఆపార్టీలోచేరడం ఖాయమని అందరూ భావిస్తుండగా ఈకలయిక ప్రాధాన్యత సంతరించుకొంది. రామనారాయణరెడ్డి శ్రీహరినాయుడుతో రాజకీయపరిణామాల గురించి నిశితంగా సుదీర్ఘంగా చర్చించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు కమ్మజనసేవాసంఘ నాయకుడు, జిల్లా రైస్మిల్లర్స్అసోసియేషన్ అధ్యక్షుడు యాలమూరి రంగయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి వైఎస్సార్సీపీతోనే : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**చేజర్ల, మేజర్ న్యూస్:** పేద వర్గాల అభ్యున్నతితో పాటు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చేజర్ల మండలం గొల్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో మమేకమై ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రము సుభిక్షంగా ఉందని అన్నారు. మన ప్రభుత్వ పాలనలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలకు అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే రానున్న రోజుల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారానికి తీసుకొనున్న చర్యల గురించి వివరించనున్నట్లు తెలిపారు. ఐదు దశాబ్దాలుగా అసైన్ మెంట్ భూములు అనుభవిస్తూ వారికి స్వంతమని చెప్పుకునే హక్కు లేకుండాపోయిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 20 సంవత్సరాల అసైన్ మెంట్ భూమి హక్కు కలిగిన వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ చర్యలు తీసుకున్నారని అన్నారు. అంతేకాక సెంటు భూమి లేని పేదలను గుర్తించి వారికి భూమిని అందచేసే విధంగా పథకాలను రూపొందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఇంతటి అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదని, ఒక్క గొల్లపల్లి గ్రామాభివృద్ధికి రూ.5.39 కోట్లు అందచేయడం జరిగిందని తెలియజేసారు . గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.12.5లక్షలను అభివృద్ధి పనుల కోసం అందచేశామని వివరించారు. చుక్కల భూములు, అసైన్ మెంట్ ఫ్రీ హెూల్డ్ కింద 58 మంది రైతుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో ఈ గ్రామంలో కమ్యూనిటిహాల్ నిర్మాణం చేపడుతామని ప్రజలకు హామి ఇస్తున్నామని, అదే విధంగా మండలంలో ప్రతి పది పంచాయతీలకు ఒక నూతన కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గొల్లపల్లి గ్రామంలో మిగిలి ఉన్న సిమెంటు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అరంధతీయవాడ, ఎస్టీ కాలనీ వాసుల కోరిన మేరకు శ్మశాన వాటిక నిర్మాణంతో పాటు పడమటికాలనీలో నూతనంగా ఆలయం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నామని, రానున్న ఎన్నికలల్లో ప్రజలకు సంక్షేమాభివృద్ధి కొనసాగించాలంటే జగనన్నకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బషీర్, పటాన్ రసూల్, జడ్పిటిసి సభ్యులు పార్థసారథి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్రెడ్డి సుధాకర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసకారి మాటలను నమ్మవద్దు....మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

**మనుబోలు (మేజర్ న్యూస్ )** మనుబోలు మండలంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సుడిగాలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మనుబోలు మండలంలో శనివారం కాకాణి ఎన్నికల ప్రచారం నిర్వహణలో భాగంగా జట్ల కొండూరు పంచాయతీలోని గోవిందరాజుపురం కుడితిపల్లి అదేవిధంగా బండేపల్లి గ్రామాల్లో ఆయన జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు జట్ల కొండూరులో ఆవుల తులసిరాం ఆధ్వర్యంలో గోవిందరాజపురంలో గుంజి రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా శాలువా బొకేలతో సత్కరించారు. భారీ వరి కంకులు మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు తో మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో రైతులు నిరుద్యోగులు ప్రజలు చంద్రబాబు మాటలు విని మోసపోయారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ మహిళలకు రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. 2014లో మూడు పార్టీలు ఉమ్మడిగా పోటీ చేసి 67 హామీ ఇచ్చి ఆరు హామీలు కూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో వెళ్లాల్సి వస్తే తాను జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి నెల్లూరు జిల్లాలోనే ఉండే విధంగా చర్యలు చేపట్టామని ప్రజలు గుర్తించాలని కోరారు. కరోనా కష్టకాలంలో సోమిరెడ్డి హైదరాబాద్ బెంగళూరులో దాక్కున్నారని విమర్శించారు ఎన్నికలవేళ పగటి వేషగాళ్ళు వే స్తున్నారని ప్రజలు కు ఎవరైతే అండగా నిలిచారో వారికి ఓటు వేయాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి



ఇంటికి సంక్షేమం అందిందన్నారు. జట్ల కొండూరు పంచాయతీలో తన హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు రాష్ట్రంలో చంద్రబాబును సర్వేపల్లి లో సోమిరెడ్డిని ప్రజలు నమ్మరని ధ్వజమెత్తారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మూడోసారి భారీ మెజార్టీతో గెలవబోతున్నామని తెలిపారు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి రాష్ట్రంలో ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ముంగర రవీందర్ రెడ్డి దాసరి భాస్కర్ గౌడ్ పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాలతో "ఆనం"బేటీ



## -మద్ధతుపలికిన ప్రతినిధులు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరుపట్టణంలోని పలు ప్రజాసంఘాల ప్రతినిధులతో శనివారం మాజీమంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి బేటీఅయ్యారు. అందరూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమితరపున టిడిపి అభ్యర్థిగా పోటీచేయనున్నా తనను ఆదరించాలని, ఆశీర్వదించాలని, ఆత్మకూరును గతంకన్నా అధికంగా అభివృద్ధిపథంలో నిలిపేలా అవకాశం కల్పించాలని కోరగా వారంతా తప్పకుండా సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక బార్అసోసియేషన్(న్యాయవాదులు.), గోల్డ్అండ్సిల్వర్ అసోసియేషన్, ప్రొవిజన్స్అసోసియేషన్, ఆయిల్డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ తదితర సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, ప్రతినిధులు, వాసవిక్లబ్ అసోసియేషన్ ప్రతిధులు, పలువురు వ్యాపారులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులందరినీ ఆయన కలిశారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించి ఆర్థికశాఖ మంత్రిగా ఉంటూ ఈ నియోజకవర్గంలో ప్రగతిని పరుగులు తీయించడం, దాదాపు 2500కోట్ల రూపాయలతో అభివృద్ధి సాధించడం, అనాదిగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, అనేక విద్యాసంస్థలు, మున్సిపాలిటీ, రెవిన్యూడివిజన్, అనేక రోడ్లు, వంతెనలు సాధించడం తదితరాలను ఆయన గుర్తు చేయగా వారంతా అత్యంత సానుకూలంగా స్పందించారు. తమవంతుగా రానున్న ఎన్నికల్లో సహకారమందిస్తామని, మద్ధతిస్తామని వారు ఆనంకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు గొట్టి గుండాల బుజ్జిరెడ్డి,చల్లా పెంచలమోహన్రెడ్డి, తోట సుబ్బారావు, తోట సందీప్,న్యాయవాదులు ఎస్.మహదేవరెడ్డి, ఎల్.వి.రమణయ్య, కె.వి.శేషారెడ్డి, శిరాజుద్దీన్, మధుసూధనరావు, మాల్యాద్రి, ఆర్యవైశ్యసంఘ ప్రతినిధులు దోర్నాదుల సురేష్బాబు, పొన్నూరు హజరత్తయ్య, మద్దాలి సతీష్, వివిద సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్యులు



ముత్తుకూరు మార్చి 30 (మేజర్ న్యూస్)జిల్లా క్షయ మరియు కుష్ఠ వ్యాధి నియంత్రణాధికారి %ణతీ% ఖాదర్వలి శనివారం ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారి దేవికృప తో మాట్లాడి సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న బి సి జి సర్వే, ఆసుపత్రిలో చేస్తున్న టీ బి పరీక్షలు, గర్భవతుల నమోదు కార్యక్రమం, వ్యాధినిరోధక టీకాలు నిర్వహణ తదితర అంశాలపై వైద్య వైద్య అధికారి దేవి కృప తో సమీక్ష నిర్వహించారు. క్షయ మరియు కుష్ఠ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మరియు వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు .అనంతర ల్యాబ్ లో జరుగుతున్న పరీక్షలు , మందుల పంపిణీ వంటి వి క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా టీవీ సూపర్వైజర్ శ్రావణ్ కుమార్, హెచ్ ఈ ఓ శాస్త్రి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణంరాజు, ఫార్మసిస్ట్ మేరి మమత, ల్యాబ్ టెక్నీషియన్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డి వెంట నేను నడుస్తా హనీఫ్.



కావలి మేజర్ న్యూస్: కావలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వెంట నేను ఉంటాను అని కావలి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ అనీఫ్ శనివారం తెలిపారు. కావలి నియోజకవర్గం లో లోని అల్లూరులో మాజీ ఎమ్మెల్యే కాటుక రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అనీఫ్ మాట్లాడుతూ, ప్రజా నేతగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అండగా ఉంటూ ఏ సమయంలోనైనా కార్యకర్త ఆపదలో ఉంటే నేనున్నాను అంటూ ఉండే వ్యక్తి వెంట నడుస్తానని అనీఫ్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రెడ్డి పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ టిడిపి లో చేరికలు



నెల్లూరు ( మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్, శాంతి నగర్ కు చెందిన మాధవి, ఉమాదేవి, అనిత, వెంగమ్మ, రాజేశ్వరి తదితరులు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు చెక్క సాయి సునీల్, మాలేపాటి వెంకటేశ్వర్లు నాయుడు, వర్ధినేని లక్ష్మి, వర్ధినేని రత్నం నాయుడు, దొరబాబు, సురేష్ రెడ్డి, కోటిరెడ్డి, దామోదర్, పుష్పరాజు, బాలకృష్ణ, సుబ్బన్న, నాయర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తాం

### టిడిపి నేత కూరపాటి మాలకొండా రెడ్డి

జలదంకి,మేజర్ న్యూస్ :-మే 13న జరగనున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి తెలిపారు. వింజమూరులోని ఎస్వీఎస్ కళ్యాణమండపంలో శనివారం ఉదయం జలదంకి మండలం నుండి కావలి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సారథ్యంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండల ఎంపీపీ గోవిపాతల వెంకట రమణయ్య, చినక్రాక ఎంపీటీసీ యలమందరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఫయాజ్, వైఎస్ఆర్సిపి మాజీ కన్వీనర్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చింత బత్తిన మస్తాన్ రెడ్డి, జలదంకి పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి, యాకసిరి గోపి అన్నవరం మాజీ ఎంపీటీసీ సభ్యులు, గట్టుపల్లి పంచాయతీ వైఎస్ఆర్ సీపీ లీడర్ ప్రసాద్ నాయుడు, యాకసిరి గోపి అన్నవరం మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు జలదంకి మండలం నుండి వైఎస్ఆర్సిపి నుండి భారీగా టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి



కాకర్ల సురేష్ సమక్షంలో నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగాతెలుగుదేశం కండువాను కప్పించుకున్నారు.

# రాజకీయ పార్టీల అభ్యర్థులకుసువిధ యాప్ తో వేగంగా అనుమతులు

### - సింగిల్ విండో పోర్టల్ ఏర్పాటు

### - 48 గంటల ముందు దరఖాస్తులు చేసుకోవాలి

### - 24 గంటల్లోగా అనుమతులు

నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం కోసం అధికారుల నుంచి వేగంగా, ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా అనుమతులు పొందేందుకు భారత ఎన్నికల సంఘం సువిధ సింగిల్ విండో యాప్ను ప్రవేశపెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించే పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల సంఘం అనుమతిని తీసుకునేందుకు సువిధ యాప్ ను వినియోగించుకోవచ్చు. అభ్యర్థులు 48 గంటలకు ముందు దరఖాస్తులు చేసుకుంటే, 24 గంటల్లోనే అధికారులు అనుమతులు జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీల నుండి పోటీ చేసే అభ్యర్థులు అనుమతుల కోసం సువిధ యాప్ సింగిల్ విండో పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లో గాని అనుమతులను అధికారులు మంజూరు చేస్తున్నారు. మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, హెలికాప్టర్, హెలిప్యాడ్, డోర్ టు డోర్ ప్రచారం, డిస్ ప్లే బ్యానర్స్, ఫ్లాగ్స్, ఎయిర్ బెలూన్స్, హోర్డింగులు, బ్యానర్లు, వీడియో వ్యాన్ మొదలైన అనుమతులు




పొందేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునేలా ఇచ్చే ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. అలాగే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాల వద్దనే అనుమతి తీసుకునేందుకు వీలుగా కూడా సువిధ కౌంటర్ ను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచార అనుమతుల కోసం సువిధ ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తులు చేసుకుని వేగంగా అనుమతులు పొంది, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో అన్ని విధాల జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# కండ్లగుంటను ఆప్యాయంగా పలకరించిన నారా చంద్రబాబు నాయుడు.

కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో కాలేజీ చదువుతున్న విద్యార్థి దశ నుంచి కూడా తెలుగు విద్యార్థి పరిషత్ తెలుగుదేశం పార్టీకి అనుబంధ పార్టీ స్థాపించి ఆ పార్టీలో బాగా ఉత్సాహంగా తిరుగుతూ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. కాలేజీ అనంతరం నాయుడు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కొండపునాయుడు వారసుడిగా ఆయనకు కుడి భుజముగా మరియు మనుమడు ఉండేవాడు మధు బాబు నాయుడు. అయితే ఆయన మరణించిన తర్వాత రాజకీయాల్లో ఎన్నో మార్పులు ఈ మార్పుల్లో తెలుగుదేశం పార్టీలో కీలక వ్యక్తిగా మధు బాబు నాయుడు సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ పదవి దక్కించుకున్నారు . అనంతరం కొన్ని పరిణామాల మధ్య వైసీపీలో చేరడం జరిగింది. వైసీపీలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో సన్నిహితంగా మెలుగుతూ కావలి నియోజకవర్గం లో రైతుల సమస్యలపై సాగునీరుపై రైతుల కొరకు పోరాడేవారు. సోమశిల కాలంలో ఎన్టి టీఎంపీల నీరు బిట్రగుంట రైతులకు కావాలో సకాలంలో పంటలు పండించేందుకు అధికారులతో రైతుల కొరకు పోరాడేవారు. నియోజకవర్గం లో ఉన్న కావలి పట్టణానికి నీటి కొరత గురించి రైతుల విషయం మాట్లాడుతూ, వైసీపీలోనే కొనసాగుతున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో స్థానిక కావలి పట్టణంలోని ముసునూరు గ్రామంలో ఎన్టీ రామారావు విగ్రహాన్ని తొలగించడం జరిగింది. అప్పటినుండి మధు బాబు నాయుడు ఎన్టీఆర్ అభిమానిగా వైసీపీ నుండి బయటకు వచ్చిన మొట్టమొదటి వ్యక్తి మధుబాబు నాయుడు ఆయన స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఎన్టి రామారావు విగ్రహం తొలగించడం అన్యాయమని వైసిపి ప్రభుత్వం చేస్తున్న పనులను వ్యతిరేకించడం జరిగింది. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గం లో వారి ఆధిపత్యం ఎక్కువైంది. ఎవరు ప్రశ్నించిన ,ఎదురు తిరిగిన వారి మీద దాడి చేయడం, కేసులు పెట్టడం, జరుగుతున్న తరుణంలో తెలుగుదేశం పార్టీలో ఎవరు కూడా బయటికి రాని పరిస్థితిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించిన నాటి నుంచి కూడా ఒకే ఒక్కడు తెలుగుదేశం పార్టీని తరఫున నిలబడి పోరాడారు. అయితే కొన్ని కొంతకాలం తర్వాత కావలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాలేపాటి సుబ్బానాయుడుని టిడిపి అధిష్టానం నియమించడం అందరికీ తెలిసిందే. అప్పుడు



కూడా క్రియాశీలంగా ఎంతో ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతూ, తన శైలిలో పార్టీ ని బలోపేతం చేస్తూ వచ్చారు. కొన్ని కారణాలవల్ల మరలా ఆయన వెనుకబడిపోవడం జరిగింది. అయితే ఈ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కావ్య కృష్ణారెడ్డిని అభ్యర్థిగా ప్రకటిస్తుండడు మరల రాజకీయాల్లో అను అనూహ్యంగా ప్రవేశించడం జరిగింది అంతేకాకుండా కాలేజీ చదివే రోజుల్లో కావ్య కృష్ణారెడ్డికి సన్నిహితుడుగా ఉండడం విశేషం. గతంలో చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ విగ్రహంలో తను ధైర్యంగా ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న సినీ నటుడు బాలకృష్ణ అతనిలో చరవాణి ద్వారా పలకరించడం ఆయన చేసిన పనులను అభినందించడం జరిగింది. అలాగే చంద్రబాబు నాయుడు కూడా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉన్నారు. క్రమేనా వారి మధ్య దూరం పెరగడంతో కొద్దిరోజులు పార్టీకి దూరంగా ఉన్నారు. కాలేజీ చదివే రోజుల్లో కృష్ణారెడ్డికి మధుబాబు సన్నిహితంగా ఉండేవాడు అయితే 2024 కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అధిష్టానం నియమించడంతో ఆనందానికి తో ఆయన మరల తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగింది. మార్చి 29వ తేదీన ప్రజా గళం యాత్రతో కావలి పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభను నిర్వహించడం మధుబాబు నాయుడు కృష్ణారెడ్డి తో హెలిపాడ్ దగ్గర ఆయనకు స్వాగతం పలికేందుకు వెళ్లగా నారా చంద్రబాబునాయుడు ఆప్యాయంగా "మధుబాబు" ఎలా ఉన్నావు అని పలకరించడంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎంతో సంతోషంతో తను తను అభిమానులు ఉండడం విశేషం.

## వైసిపిలో చేరిన టిడిపి ప్రముఖులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలానికి పలువురు తెలుగుదేశం ప్రముఖులు, ఆత్మకూరు టౌన్, ఏఎస్‌పేటనుండి కొందరు శనివారం వైసిపిలో చేరారు. నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వైసిపి అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిల సమక్షంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వారంతా వైసిపిలో చేరారు. వారికి పార్టీకండువాలు వేసిన విజయసాయిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతసాగరం మండలానికి చెందిన జిల్లా తెలుగురైతు మాజీ అధ్యక్షుడు రాపూరు సుందరరామిరెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డిలు తమ అనుచరులతో వైసిపిలో చేరారు. గతంలో ఆత్మకూరులో ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీచేసిన మాజీ నుడా డైరెక్టర్ షేక్ ఖాజావలి కూడా వైసిపిలో చేరారు. ఏఎస్‌పేట మండలంలో దర్గాపూజారి కుటుంబానికి చెందిన ఎస్‌జిఎన్‌సునైద్‌పాషా, ఆత్మకూరుకు చెందిన దాదాపు 50మంది టూవీలర్స్‌అసోసియేషన్ ప్రతినిధులు వైసిపిలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్నపాలనపట్ల సంతృప్తితోపాటు విజయసాయిరెడ్డిని ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత తమ పార్టీలో చేరికలు అధికమయ్యాయన్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వారు 40ఏళ్ళ పాటు టిడిపిలో ఉన్నా చూడలేని సంక్షేమం ఈ ఐదేళ్ళలో చూసి ఆకర్షితులయ్యారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసిపి యువజనవిభాగం జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వాలు తథ్యం

### -బిజెపి కార్యాలయప్రారంభంలో నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వాలు రావడం తథ్యమని బిజెపి రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జెఆర్‌పేటలో బిజెపి ఎన్నికల కార్యాలయాన్ని రాష్ట్ర బిజెపి అధికారిప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కాలం బుజ్జిరెడ్డిలు ప్రారంభించారు. ప్రత్యేకంగా అర్చకుల వేదమంత్రాల పూజలతో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన అత్యంత ప్రజావ్యతిరేకంగా సాగిందని, ఆ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏకు 400పార్లమెంటు స్థానాలు ఖాయమని వారు పేర్కొన్నారు. ఎన్‌డిఏకూటమి అభ్యర్థులుగా పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయం కోసం తామంతా పట్టుదలగా పనిచేస్తామని, దాంతోపాటు నియోజకవర్గంలో బిజెపిని పటిష్టం చేసేందుకుకూడా కృషిచేస్తామని ఆంజనేయరెడ్డి, బుజ్జిరెడ్డి, మల్లికార్జునరెడ్డిలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కోకన్వీనర్ ఉప్పులూరు నరశింహులునాయుడు, సీనియర్ బిజెపి నాయకులు, ఏఎంసి మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, మహిళానాయకులు కొల్లి రాజ్యలక్ష్మి, బుజ్జమ్మ, మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, బిజెపిజి నాయకులు మధు, విజయ్, వెంకటరమణ, రామసుబ్బయ్య, కొల్లి శ్రీనివాసులు, యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోసాల హాస్పిటల్ ని నేనే ఓపెన్ చేస్తా

**- అధికారంలోకి రాగానే షాదీమంజిల్‌లో రేట్లు తగ్గిస్తా**

**- ముస్లింలకు హామీల వర్షం కురిపించిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం**

**- నారాయణకు ఘన స్వాగతం పలికిన డివిజన్‌లోని ప్రజలు, ముస్లిం సోదరులు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**అధికారంలోకి రాబోయేది మన ప్రభుత్వమేనని...నేను రాగానే...ఫస్ట్...షాదీ మంజిల్ లో ఉన్న రేట్లను తగ్గించి..ముస్లిం సోదరులకి అందుబాటులోకి తీసుకువస్తానని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 42వ డివిజన్‌లోని జెండావీధిలోని మినీ ఫంక్షన్ హాల్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ముందుగా నారాయణకి ప్రజలు, ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి...వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలన్నింటిని నేను అధికారంలోకి రాగానే ఖచ్చితంగా పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం...ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ముఖ్యంగా జిల్లా, రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ కోసం లక్షలాది మంది భక్తులు వస్తుంటారన్నారు. 2014కి ముందు... దర్గా ప్రాంతంలో చాలా దారుణంగా ఉండేదన్నారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే...నేను మంత్రిగా ఉన్న సమయంలో బారాషహీద్ దర్గాను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు. అలాగే 2015 నుంచి 2019 వరకు అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని...ముఖ్యంగా భక్తుల కోసం మంచి ఘాట్ , రోడ్లు, కమ్యూనిటీ హాల్, శాశ్వత మరుగుదొడ్లు ఇలా ఎన్నో సౌకర్యాలను దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. దీంతో 2019లో జరిగిన రొట్టెల పండుగకి సుమారు 20 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారన్నారు. ఆ సమయంనే ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడుకి రొట్టెల పండుగకు తీసుకురావడం జరిగిందని, ఆయన అప్పటికప్పుడే దర్గా అభివృద్ధికి మరో రూ. 20 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పక్కనే ఉన్న స్వర్ణాల చెరువును నెక్లెస్ రోడ్డుగా డెవలప్ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ చుట్టూ నెక్లెస్ రోడ్డును తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంతో అభివృద్ధి చేసిందని...మన నెల్లూరులో కూడా ఎందుకు డెవలప్ చేయకూడదన్న మంచి ఉద్దేశంతో రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. అయితే మొదటి విడత మాత్రమే పూర్తి చేశామని, మరో రెండు విడతలు ఉన్నాయన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సెకండ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామన్నారు. రానున్న కాలంలో...పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి... మరో ట్యాంక్ బండ్‌లా తీర్చిదిద్దుతామని నెల్లూరు ప్రజలకి ఆయన హామీ ఇచ్చారు. సార్...మా ముస్లిం నిరుపేదలందరూ వివాహాలు, శుభకార్యాలు చేసుకునేందుకు షాదీమంజిల్ కానీ...ఫంక్షన్ హాల్ కావాలని....అబ్దుల్ అజీజ్ అడగడం జరిగిందన్నారు. అప్పటికప్పుడే రూ. 8 కోట్ల రూపాయలు మంజూరు చేసి...షాదీ మంజిల్ కి శ్రీకారం చుట్టామన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే షాదీ మంజిల్ ఎంతో అద్భుతంగా నిర్మించారని...దానిని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయితే...పలువురు ముస్లిం సోదరులు...సార్ షాదీమంజిల్ లో పెళ్లి చేసుకోవాలంటే సుమారు రూ. 60వేల నుంచి 70వేల వరకు ఖర్చవుతుందని...మేము అంత పెట్టుకోలేమని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఖచ్చితంగా నేను అధికారంలోకి రాగానే... మీ సమస్యను పరిష్కరిస్తానని ముస్లిం సోదరులకి నారాయణ హామీ ఇచ్చారు. అధ్వానంగా ఉన్న మటన్, ఫిష్, దుస్తుల మార్కెట్ లన్నీ వసతులు ఏర్పాటు చేసి బ్రహ్మాండంగా తయారు చేశామన్నారు. అదే విధంగా నెల్లూరు నగరంలో చక్కటి రోడ్లను వేయడం జరిగిందన్నారు. ముస్లిం ఆడ పిల్లల కోసం కాలేజ్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల అవసరాలన్నీ తీర్చామన్నారు. గోశ హాస్పిటల్ ను కూడా నేనే పూర్తి చేసి...ప్రారంభిస్తామని చెప్పారు. ఆ భగవంతుడు నా కోసమే... గోశ హాస్పిటల్ కూడా ఎత్తి పెట్టి ఉన్నాడని...ఖచ్చితంగా నేను రాగానే దానిని ముస్లిం మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. నెల్లూరు నగరాన్ని నెం. 1 స్మార్ట్ గా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.

# "కంచి" సేవలకు ఏడాదిపూర్తి

### -సర్వత్రా సంతృప్తి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో స్థానికుడు, హైదరాబాదులో ఉంటున్న పారిశ్రామికవేత్త, శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలు నిరంతరాయంగా కొనసాగుతుండగా బృహత్తర నిత్యాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా అందరూ అత్యంత సంతృప్తి చెందుతుండడంతోపాటు ఆయనకు శతకోటి వందనాలు అందిస్తున్నారు. అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండే పరమేశ్వరరెడ్డి స్వంత ఊర్లో సేవలందించాలని తలంచి తన స్నేహితులు, సన్నిహితులతో చర్చించి ఆత్మకూరు పట్టణానికి 2కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా ప్రభుత్వవైద్యశాలలో రోగులు, వారి బంధువులు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బందిపడుతున్న వైనాన్ని గమనించి తన వితరణతో సరిగ్గా ఏడాది క్రితం హాస్పిటల్‌లో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి దాదాపు రోజుకు 700మందికి అన్నిరకాల కూరలు, రుచులతో భోజనం సమకూరుస్తున్నారు. ఈ పథకం అమలుకు 60లక్షల రూపాయలతో భవనాలు కూడా నిర్మించారు. అంతటితో పరమేశ్వరెడ్డి వితరణ ఆలోచనలు ఆగలేదు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబాలకు 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా ఆత్మకూరు పట్టణ ప్రజలసౌకర్యార్ధం ఒక అధునాతన కైలాసరధాన్ని కూడా స్వంత నిధులతో సమకూర్చారు. ఆత్మకూరుకు 4, అనంతసాగరం మండలం పడమటికంభంపాడుకు 1, ఏఎస్‌పేటలకు 1 శీతలపేటికలు(ఫ్రీజర్‌బాక్సులు) కూడా స్వంత నిధులతో సమకూర్చారు. ఆయన సేవా కార్యక్రమాలను ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డి తదితరులు నిర్వహిస్తుంటారు. తెలుగు భారతిసేవాసమితి ప్రతినిధులు నిత్యం అన్నదానంలో సేవలందిస్తుంటారు. అనేక ప్రజాసంఘాలవారు కూడా స్వచ్ఛందంగా సేవలందిస్తుంటారు. ఈఏడాదికాలంలో నిత్యాన్నదాన కార్యక్రమంద్వారా 85వేలా127మందికి భోజనం సమకూర్చామని జయేంద్రప్రసాద్‌రెడ్డి వివరించారు. 79మంది మృతిచెందినవారి కుటుంబాలకు 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందించారు. దాంతోపాటు పరమేశ్వరరెడ్డి వితరణతో అనేకమందికి, సంఘాలకు విరాళాలు కూడా సమకూర్చారు. రావులకొల్లులో రామాలయానికి రధాన్ని సమకూర్చారు. రాష్ట్రస్థాయి ఆటలుపోటీల్లో పాల్గొన్నవారికి భోజనం సరఫరాచేశారు. మహిమలూరులో 10రోజులపాటు నిర్వహించిన మెగా కంటివైద్యశిబిరంలో పాల్గొన్నవారందరికి బోజనవసతి కల్పించారు. ఆత్మకూరు హరిజనవాడ రామాలయంకు30వేలరూపాయలు, చెర్లోయడవల్లి దళితవాడ రామాలయానికి 50వేలు, వినాయకచవితి సందర్భంగా మండపాలకు ఆర్థికసాయమందించారు. నల్లపురెడ్డిపల్లిలో కృష్ణమందిరానికి 15వేలు, హాస్పిటల్ క్యాంటిన్ నిర్వహణకు 20వేలు, ఆత్మకూరులోని అలఘునాథస్వామి ఆలయప్రాంగణంలో కళ్యాణమండప నిర్మాణానికి భూరివిరాళం, గుడిపాడు మాతమ్మ ఆలయానికి 5వేలు, ఆత్మకూరు యూత్‌అసోసియేషన్‌కు 5వేలు, జెఆర్‌పేట వినాయకమండపానికి 20వేలు, వాసిలి హరిజనవాడ రామాలయానికి 50వేలు, పదవతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు 3లక్షల రూపాయల ప్రోత్సాహక నగదు పారితోషికం కూడా పరమేశ్వరరెడ్డి అందజేశారని జయేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరులో ఇంతటి భారీ సామాజికసేవలందిస్తుండడం ఒక ఎత్తుకాగా హాస్పిటల్ తీవ్రంగా ఇబ్బందిపడుతున్న వందలాదిమందికి నిత్యాన్నదాన కార్యక్రమం అత్యంత బృహత్తరమైనదని అన్నివర్గాల ప్రజలు పరమేశ్వరరెడ్డి సేవానిరతిని కొనియాడుతూ ఆయన దాతృత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నెల్లూరులో ఐటీ సెజ్ ఏర్పాటు చేస్తాం







**మౌలిక వసతులు కల్పన ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ అభివృద్ధి**

**రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం**

**దేశాభివృద్ధిలో ఐటీ రంగానిది కీలక పాత్ర, 53% సేవా రంగం నుంచే**

**విశాఖలో ఐటీ అభివృద్ధికి నిర్లక్ష్యం చేసింది చంద్రబాబు**

**నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ ఐటీ విభాగం కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ జయసాయి రెడ్డి**

**నెల్లూరు(మేజర్ న్యూస్)**ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నెల్లూరులో ఐటీ సెజ్ ఏర్పాటుకు కృషి చేస్తామని, మౌలిక వసతులు కల్పించడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ రంగం అభివృద్ధి సాధ్యపడుతుందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నగరంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మేకపాటి విక్రం రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఖలీల్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులో సహజ వనరులైన నది, సముద్రం, కొండ ప్రాంతం ఉన్నాయని, వీటిని టూరిజం కింద అభివృద్ధి చేయడం ద్వారా అలాగే హెూటల్లు అభివృద్ధి, మితగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ సంస్థల ఏర్పాటును ఆకర్షించవచ్చని అన్నారు. హైదరాబాద్ లో ఐటీ రంగం అభివృద్ధికి మూల కారకుడు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, అయితే తప్పుడు ప్రచారంతో ఆ ఘనత చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నంలో ఐటీ రంగం అభివృద్ధి చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని, రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు విశాఖలో ఐటీ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత జగన్మోహన్ రెడ్డి విశాఖలో ఐటీ రంగ అభివృద్ధి చేశారని అన్నారు. దేశాభివృద్ధికి జీడీపీ, జీవీఏ, తలసరి ఆదాయం కొలమానంగా పరిగణిస్తారని, దేశాభివృద్ధిలో (జీడీపీ) సేవారంగం వాటా 53%, పారిశ్రామిక రంగం వాటా 28% అలాగే వ్యవసాయం రంగం నుంచి 19% అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధి కేవలం జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, ఈ మేరకు ఆయన్ను తిరిగి మరోమారు ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ ఐటీ విభాగం సభ్యులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అంతకు ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైఎస్సార్సీపీని మరోమారు అధికారంలోకి తెచ్చేందుకు ఐటీ విభాగం సభ్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. 14 సంవత్సరాల పాలనతో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేనని అన్నారు. చంద్రబాబు అన్ని పార్టీలతోనూ చేతులు కలుపుతాడని, అయనకు సిద్ధాంతాలు ఉండవని అన్నారు. పథకాల ద్వారా రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని ఆరోపించి ఇప్పుడు అవే పథకాలు కొనసాగిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం విడ్డూరంగా, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యంపై ఖర్చు చేయడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెంచారని, ఉచిత పథకాలు కావని ప్రజలకు తెలియజేయాలని కోరారు. రానున్న 10 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్ 1 స్థానానికి చేరుకుంటుందని అన్నారు. గొప్ప విజన్ కల్గిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరో 10 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ మాట్లాడుతూ అతి సామాన్యుడనైన నన్ను ఎమ్మెల్యే గా నిలబెట్టి ప్రోత్సహించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆయనకు పేదలంటే ప్రేమని అన్నారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడు పోచంరెడ్డి సునీల్ మాట్లాడుతూ నెల్లూరు ఎంపీగా విజయసాయి రెడ్డిని పార్టీ ప్రకటించడంతోనే నెల్లూరు అభివృద్ధికి పునాదులు పడిపోయాయని అన్నారు. ఐటీ విభాగం సభ్యులు ప్రతిపక్షాలు చెబుతున్న అబద్దాల పైన యుద్ధం చేయాలని కోరారు. మండల వారీగా గ్రూపులుగా ఏర్పడి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ మేరకు ఐటీ సభ్యులందరూ జగన్ఐటీఆర్మీ.కాం లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వరులు, పలు ప్రాంతాలకు చెందిన ఐటీ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులకు శిక్షణ





**నెల్లూరు (కలెక్టరేట్) మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ వెల్లడించారు. గురువారం స్థానిక నగరంలోని వి.ఆర్ లా కాలేజీ మరియు డీ.కే ప్రభుత్వ మహిళ కళాశాలలో పోలింగ్ అధికారులకునిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16 తేదీన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం జరిగింది అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు మూడు విడుదలగా శిక్షణా కార్యక్రమాలను ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహించ డానికి 15వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించా మన్నారు. ఎన్నికలు పరిశీలించడానికి మరో వెయ్యి మంది మైక్రో అబ్జర్వర్ లను నియమించామన్నారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి మొదటి విడత ఈరోజు2500 మంది సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎల్లు%శీ%డి మరో 2500 మందికి శిక్షణ ఇస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి మరో రెండు విడతలు ఎన్నికలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 12 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ అధికారులకు మరియు సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు సద్వినియోగం చేసుకొని చక్కగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి మలోల, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తనయ

**-35వ డివిజన్లో ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారం**





**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన కుమార్తె ఆదాల హిమబిందు నియోజకవర్గంలో ఇంటింటా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 35వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డివిజన్ ఇన్చార్జి యాకసిరి శరత్ చంద్ర తదితరుల ఆధ్వర్యంలో శనివారం ప్రగతి నగర్ ఏ బ్లాక్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డివిజన్లోని ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రతి ఓటర్ ను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని స్వయంగా ఆదాల హిమబిందు అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు ఎంపీ విజయసాయిరెడ్డి తో పాటు తన తండ్రి ఆదాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్సార్సీపి నాయకులు యాకసిరి రంజిత్ కిరణ్, పసుపులేటి శ్రీనివాసులు, నారాయణ , హుస్సేన్ ,రఫీ ,నరసింహ, సుల్తాన్, జయరాం రెడ్డి , మురళీ ,పవన్ ,మీరా, శంషాద్, ఖురషీద్ ,జాదిద్ ,అల్తాఫ్ తదరులతోపాటు జిజిహెచ్ఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు లక్ష్మీ సునంద, నగర వైసీపీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నాయకులుకు వ్యాకొల్లు బాబ్జీ యాదవ్, వై.శ్రీనివాసులురెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు

## జయహెూ బీసీ వీడియోను రిలీజ్ చేసిన వి.పి.ఆర్



**నెల్లూరు ,(మేజర్ న్యూస్)**టీడీపీ-జనసేన-బీజేపీ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు.. జయహెూ బీసీ వీడియోను లాంఛనంగా రిలీజ్ చేశారు. శనివారం వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్న వారు.. ఈ సందర్భంగా వీడియోను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా రిలీజ్ చేయించారు. అనంతరం వీడియోను వి.పి.ఆర్ ఆధ్యంతం ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా రచయిత మురళీ మోహన్‌రాజును, టీంను అభినందించారు. కార్యక్రమంలో ఆనందయ్య, ఇతర ముఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.